# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 272 పేజీలు - 6 శుక్రవారం 23 ఆగస్టు 2024



## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.





- ప్రధాని మోదీపై విరుచుకుపడ్డ రేవంత్అదాని, మోడీ,అమీత్ షాలో చేతిలో దేశ సంపద
- హిండెన్‌బర్గ్ సంస్థ చెప్పిన నిజాలపై చర్యలు ఎక్కడ
- పార్లమెంట్లో అడిగితే పారిపోయింది మీరే
- జెపిసి వేసే వరకూ పోరాటం చేస్తాం
- మోదీని హెచ్చరించిన రేవంత్

### చేసేవి అప్పులు. చెప్పేది గొప్పలు...

# మోడీపై రేవంత్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు22 :**ఏ ప్రదాని చేయనన్ని అప్పులు చేసి దేశాన్ని దివాళ తీయించిన మోదీ గొప్పలు చెప్పుకుంటున్నారని మండి పడ్డారు టిపిసిసి చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. మోడీ ప్రధాని అయ్యే నాటికి దేశం అప్పు రూ.55 లక్షల కోట్లని.. నేడు అదే అప్పును రూ.1.55 లక్షల కోట్లకు చేర్చి దేశాన్ని అప్పులపాలు చేశారని ధ్వజమెత్తారు. దేశాన్ని మోదీ, అమిత్‌షా, అదానీ, అంబానీ చెరబట్టారని మండి పడ్డారు. దేశ సంపద అంతా వారి గుప్పిట్లో చిక్కుకుపోయిందంటూ ఆరోపించారు. కేంద్ర దర్యాప్తు సంస్థల్ని తమ గుప్పిట్లో పెట్టుకుని కొందరికే లబ్ధి చేకూరేలా వ్యవహరిస్తున్న ప్రధాని మోదీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్‌షా విధానాలకు నిరసనగా దేశంలోని అన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయాల ఎదుట కాంగ్రెస్ పార్టీ గురువారం ఆందోళనలు నిర్వహించింది. దీనిలో భాగంగా హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో రేవంత్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ సంపదను కార్పొరేట్లు ఎలా దోచుకుంటున్నారో హిండెన్‌బర్గ్ సంస్థ సహాసోపేతంగా బయట పెట్టిందని పేర్కొన్నారు. అదే అంశంపై ఇప్పటికే పార్లమెంట్‌లో కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించిందని గుర్తు చేశారు. అదానీ, అంబానీతో సహా మోడీ తన పరివారాన్ని

వివరాలు 2లో

# పశ్చిమాసియాలో సంక్షోభాలు ఆందోళనకరం



- యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదు
- పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీలో ప్రధాని మోడీ

**తొలి అక్షరం/వార్సా,ఆగస్టు22 :** ఉక్రెయిన్‌తో పాటు పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభాలు తీవ్ర ఆందోళనకరమని భారత ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. యుద్ధక్షేత్రంలో సమస్యకు పరిష్కారం లభించదన్న ఆయన.. చర్చలు, సంప్రదింపుల ద్వారా ఈ ప్రాంతాల్లో సాధ్యమైనంత త్వరగా శాంతి, స్థిరత్వం పునరుద్ధరణకు తాము మద్దతు తెలుపుతామన్నారు. పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయిన తర్వాత మీడియాకు విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఉక్రెయిన్, పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధాలు మనందరికీ తీవ్ర ఆందోళనకరం. యుద్ధక్షేత్రంలో ఏ సమస్యకు పరిష్కారం దొరకదని భారత్ బలంగా విశ్వసిస్తుంది. ఏ సంక్షోభంలోనైనా సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం యావత్ మానవాళికే అతిపెద్ద సవాల్. చర్చలు, దౌత్యంతోనే శాంతి, స్థిరత్వానికి మేం మద్దతిస్తాం.

వివరాలు 2లో




- రుణ మాఫీపై రేవంత్‌కు కెటిఆర్ సవాల్రుణమాఫీ ఎగొట్టేందుకు మీ డ్రామాలు..
- అందరికీ రుణమాఫీ కాకుంటే తొండల్ని వదులుతాం
- మోసం చేశారంటూ దేవుళ్లు కూడా వాపోతున్నారు
- రైతుల కొడుతున్న చావు డప్పులు వినబడుతున్నాయా
- రైతు సమస్యలపై మా పోరుకి ఇది ఆరంభం
- చేవేళ్ల బిఆర్ఎస్ రైతు రుణభేరిలో కెటిఆర్

### రేవంత్ . కదిలిరా..

# గ్రామాల్లో తేల్చుకుందాం

**తొలి అక్షరం/చేవేళ్ల,ఆగస్టు22 :** రైతు రుణమాఫీ నుంచి సర్కార్ తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ చేవెళ్లలో నిర్వహించిన ఈ ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతు రుణమాఫీ విషయంలో రేవంత్ రెడ్డికి మరోసారి సవాల్ విసిరారు. రేవంత్‌కు దమ్ముంటే ఎలాంటి సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి రావాలని ఆహ్వానించారు. రుణమాఫీ జరిగిందో లేదో గ్రామాల్లోకి వెళ్లి అడుగుదామని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. 'రైతు రుణమాఫీ చెయ్యకపోతే నీ లాగుల్లో తొండలు వదిలి రుణమాఫీ అయ్యేదాకా వదిలిపెట్టం' అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. **మాది భారత రైతు సమితి కూడా...** బీఆర్ఎస్ అంటే భారత రాష్ట్ర సమితి మాత్రమే కాదని.. భారత రైతు సమితి కూడా అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని.. అంతం కాదని కాంగ్రెస్

వివరాలు 2లో

# ఆప్ కొత్త ప్రచారం.. "కేజ్రీవాల్ ఆయేంగే"



**తొలి అక్షరం/ఢిల్లీ,ఆగస్టు22 :** ఆమ్ ఆద్మీ పార్టీ కొత్త ప్రచారానికి తెరలేపింది. 'కేజ్రీవాల్ ఆయేంగే' అనే స్లోగన్ తో వినూత్న ప్రచారాన్ని ప్రారంభించింది.ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయిన ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కేజ్రీవాల్ తీహార్ జైల్లో ఉన్నారు. ఇదే కేసులో అరెస్టయిన ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా 17 నెలల తర్వాత బెయిల్ పై బయటకు వచ్చారు. కేజ్రీవాల్ కూడా త్వరలోనే బయటికి వస్తారంటూ ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు ఈ ప్రచారాన్ని మొదలు పెట్టారు. అక్టోబరులో జరిగే హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ అని స్థానాల్లో పోటీ చేయనున్నట్లు ప్రకటించింది. హర్యానాలో తామే గెలుస్తామని ఆ పార్టీ నేతలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. అలాగే వచ్చే ఏడాది ఢిల్లీలో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ఆప్ ఇప్పటినుండే వినూత్న ప్రచారాన్ని సాగిస్తోంది. ఇక బెయిల్ నుండి బయటకు వచ్చిన మనీష్ సిసోడియా పాదయాత్రలకు శ్రీకారం చుట్టారు.

### ఎమ్మెల్సీ కవితకు

# అస్వస్థత..

- ఢిల్లీలోని ఎయిమ్స్ తరలింపువైరల్ ఫీవర్,గైనిక్ సమస్యలున్నయన్న వైద్యులు
- నిలకడగా ఆరోగ్యం ఉన్నట్లు వెల్లడి



2లో

# సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు చెప్పిన మంత్రి పొన్నం ప్రభాకర్



2లో

### రైతులను దగా చేసిన సీఎం రేవంత్: హరీశ్ రావు



# రేవంత్‌తో మంద కృష్ణ మాదిగ భేటీ

- ఎస్సీ వర్గీకరణ తీర్పును వెంటనే అమలు చేయండిఇప్పటికే ఎంతో నష్టం పోయాం
- తక్షణం అమలునకు కార్యచరణ ప్రారంభించండి
- రేవంత్‌కు మంద కృష్ణమాదిగ వినతి



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు22 :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని ముఖ్యమంత్రికి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ జూబ్లీహిల్స్ నివాసంలోనేడు ఆయన సీఎంను కలిశారు. ఈ సందర్భంగా మంద మాట్లాడుతూ, ఇప్పటికే వర్గీకరణ విషయంలో ఎంతో జాప్యం జరిగిందని , దీని వల్ల మాదిగలకు అన్యాయం జరిగిందన్నారు.. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ ఫలాలు తక్షణం అందించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని రేవంత్ ను కోరారు.. సీఎంని కలిసిన వారిలో మంత్రి దామోదర రాజనరసింహ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కవ్వంపల్లి సత్యనారాయణ, కాలె యాదయ్య, లక్ష్మీకాంతారావు, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, మాజీ ఎంపీ పసునూరి దయాకర్ తదితరులు ఉన్నారు.

# పశ్చిమాసియాలో సంక్షోభాలు ఆందోళనకరం

(మొదటి పేజీ తరువాయి)

ఇందుకోసం మిత్రదేశాలతో కలిసి అన్నిరకాల మద్దతు ఇచ్చేందుకు భారత్ సిద్ధంగా ఉంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా పోలండ్ వెళ్లిన ప్రధాని మోదీ ఆ దేశ ప్రధాని డొనాల్డ్ టస్క్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేయడంపై చర్చించామని.. ఇరుదేశాలు తమ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. రష్యా దండయాత్ర సమయంలో భారత విద్యార్థుల తరలింపునకు పోలండ్ ఎంతో సహకరించిందని, అందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు. అంతకుముందు అక్కడి ప్రధానమంత్రి కార్యాలయం 'ఛాన్సలరీ'లో ప్రధాని మోదీకి ఘనస్వాగతం లభించింది. 'భారత్–పోలండ్ భాగస్వామ్యంలో సరికొత్త మైలురాయి. వార్సాలోని ఫెడరల్ ఛాన్సలరీలో భారత ప్రధానికి పోలండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్ ఘనస్వాగతం పలికారు. 45 ఏళ్ల అనంతరం భారత ప్రధాని పోలండ్‌లో చేపట్టిన ఈ పర్యటన ఇరుదేశాల భాగస్వామ్యానికి సరికొత్త ఊపునిస్తుంది' అని భారత విదేశాంగశాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. ఈ విషయంపై పోలండ్ ప్రధాని టస్క్ స్పందిస్తూ.. ' చివరకు, 45ఏళ్ల అనంతరం.. భారత ప్రధానిని వార్సాలో చూడటం సంతోషంగా ఉంది' అని ఎక్స్‌లో పోస్టు చేశారు. భేటీలో భాగంగా పలు అంశాలపై ఇరువురు చర్చలు జరిపారు. ఆ తర్వాత పోలండ్ అధ్యక్షుడు ఆండ్రెజ్ సెబాస్టియన్ దుడాతోనూ మోదీ భేటీ కానున్నారు. ప్రధాని మోదీ పోలండ్ పర్యటనలో భాగంగా భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్.. ఆ దేశ విదేశీ వ్యవహారాల మంత్రి రాడోస్లావ్ సికోర్స్కీతో భేటీ అయ్యారు. ఉక్రెయిన్ సంక్షోభం, ఇండో–పసిఫిక్‌లో ద్వైపాక్షిక సహకారంపై చర్చించినట్లు ఎస్.జైశంకర్ పేర్కొన్నారు.

# తెలంగాణ గ్రూప్ -2 పరీక్ష నిర్వహణకు కొత్త షెడ్యూల్

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు22 :** తెలంగాణలో గ్రూప్–2 పరీక్షలకు కొత్త షెడ్యూల్ వచ్చేసింది. డిసెంబర్ 15, 16 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించనున్నట్లు టీజీపీఎస్సీ గురు వారం ఓ ప్రకటనలో వెల్లడించింది. తొలుత ప్రకటించిన షెడ్యూ ల్ ప్రకారం ఈ పరీక్షలు ఆగస్టు 7, 8 తేదీల్లోనే జరగాల్సి ఉంది. కాని డీఎస్సీ, గ్రూప్ –2 పరీక్షల మధ్య వారం రోజులు మాత్రమే వ్యవధి ఉండటంతో ఈ పరీక్షలను వాయిదా వేయా లంటూ అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో గ్రూప్ 2 పరీక్షలను డిసెంబర్‌కు రీషెడ్యూల్ చేస్తున్నట్లు ప్రకటించిన టీజీపీ ఎస్సీ తాజాగా పరీక్షల షెడ్యూల్‌ని విడుదల చేసింది. మొత్తం 783 గ్రూప్–2 పోస్టులకు 5.51లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.

# ఢిల్లీకి బయల్దేరిన సీఎం రేవంత్..

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు22 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి బయల్దేరారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ హైకమాండ్ తో కీలక చర్చలు జరపనున్నారు. మంత్రిమండలి కూర్పుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.మరోవైపు మిగిలిన నామినేటెడ్ పదవుల పంపకం, కొత్త పీసీసీ చీఫ్‌తో పాటు పార్టీలో కీలక పదవుల నియామకంపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది. హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇస్తే మరో వారం రోజుల్లో కొత్త మంత్రుల ప్రమాణం ఉండొచ్చనే ప్రచారం జోరుగా సాగుతోంది. కాగా, సీఎం వెంట ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, తెలంగాణ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ ఉన్నారు.

# తెలంగాణ నూతన స్పోర్ట్స్ లోగోను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆవిష్కరణ...

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 22:** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నూతన లోగోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. జీవితం కోసం క్రీడలు అనే నినాదంతో రూపుదిద్దుకున్న శాట్ కొత్త లోగో, డిజైన్ స్ఫూర్తిమంతంగా ఉందని సీఎం అభినందించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శాట్ లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి, ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనా రెడ్డి, శాట్ ఎండీ సోనీ బాలా దేవి పాల్గొన్నారు.




# చేసేవి అప్పులు. చెప్పేది గొప్పలు... మోడీపై రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

కాపాడుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా జేపీసీ వేయాలంటూ పార్లమెంట్‌లో డిమాండ్ చేస్తే మోడీ తప్పించుకు తిరిగారని.. ప్లాన్ ప్రకారం నాలుగు రోజులు ముందుగానే పార్లమెంట్‌ను వాయిదా వేశారని మండిపడ్డారు. దేశ సంపదను అప్పనంగా దోచుకున్న వారిని పక్కాగా జైలుకు పంపే వరకు పోరాడతమని అన్నారు. **బ్యాంకుల జాతీయ చేసిన ఘనత మాదే..** ఆనాడు మహా నాయకురాలు ఇందిరా గాంధీ బ్యాంకులను సామాన్యులకు అందుబాటులోకి తీసుకొచ్చారని గుర్తు చేశారు. నిరుపేదలకు భూములను పంచిన ఘటన కేవలం ఇందిరకే దక్కిందని అన్నారు. దేశంలో ఐటీ రంగానికి పునాది వేసిందే రాజీవ్ గాంధీయేనని గుర్తు చేశారు. పీవీ నరసింహా రావు లాంటి మహా నాయకులు అత్యుత్తమ సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని పేర్కొన్నారు. దేశానికి బీజేపీ ముప్పుగా పరిణమించిందని, ప్రజల సంపద ఎలా దోపిడీకి గురైందో అందరికీ తెలియాలని అన్నారు. **అ సన్నాసులు ఎక్కడ...** ప్రధాని మోడీపై కొట్లాడతామన్న సన్నాసులు ఏమయ్యారని బీఆర్ఎస్‌ను ఉద్దేశించి ఆయన ఫైర్ అయ్యారు. హిండెన్‌బర్గ్ అంశంలో బీఆర్ఎస్ విధానం ఏంటో చెప్పాలన్నారు. బీజేపీని సంతోష పెట్టేందుకే శంషాబాద్ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టుకు రాజీవ్ పేరు తొలగిస్తామంటున్నారని ధ్వజమెత్తారు. ఒకవేళ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ముట్టకుంటే వీపు చింతపండు చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. ఉద్యోగం ఊడిన తరువాత వీళ్లకు తెలంగాణ తల్లిపై ప్రేమ పుట్టుకొచ్చిందని కామెంట్ చేశారు. ఇక హిండెన్‌డబర్గ్ అంశంపై పార్లమెంట్‌లో జేపీసీ వేయాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ ఆందోళనలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, ఎంపీలు మల్లు రవి, గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు దానం నాగేందర్, వివేక్ వెంకట స్వామి, జయవీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితకు అస్వస్థత..

**● ఢిల్లీలోని ఎయిమ్స్ తరలింపువైరల్ ఫీవర్,గైనిక్ సమస్యలున్నయన్న వైద్యులు ● నిలకడగా ఆరోగ్యం ఉన్నట్లు వెల్లడి**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఆగస్టు22 :** మద్యం పాలసీ కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అస్వస్థతకు గురయ్యారు.జైలు డాక్టర్ల సూచనల మేరకు అధికారులు ఆమెను రాజధానిలోని ఎయిమ్స్‌కు తరలించారు. ఆసుపత్రిలో ఆమెకు పరీక్షలు నిర్వహించారు. కవిత వైరల్ ఫీవర్, గైనిక్ సమస్యలతో బాధపడుతున్నట్లు డాక్టర్లు తెలిపారు.అంతకుముందు, జులై 16న కవిత జైల్లోనే అస్వస్థతకు గురయ్యారు. అప్పుడు ఆమెకు జ్వరం రావడంతో పశ్చిమ ఢిల్లీలోని హరి నగర్‌లో గల దీనదయాళ్ ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం ఆమెను తిరిగి జైలుకు తీసుకువెళ్లారు. ఇప్పుడు ఆమెకు ఎయిమ్స్‌లో చికిత్స అందిస్తున్నారు. కవిత గత ఐదు నెలలకు పైగా తీహార్ జైల్లో ఉంటున్నారు. ఇటీవల ఆమె దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణను ఈ నెల 27కు వాయిదా వేసింది. ఆలోగా ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయాలని ఈడీకి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో 23వ తేదీలోగా రిజాయిండర్ దాఖలు చేయాలని కవిత తరఫు న్యాయవాదులను ఆదేశించింది.

# రైతులను దగా చేసిన సీఎం రేవంత్: హరీశ్ రావు

**● పాప పరిహార పూజలు చేసిన హరీష్ రావ్ఘన స్వాగతం పలికిన గొంగిడి దంపతులు ● యాదాద్రిలో హరీష్ రావ్ ప్రత్యేక పూజలు**




**తొలి అక్షరం/యాదాద్రి,ఆగస్టు22 :** యాదాద్రి నర్సన్న సాక్షిగా ఒట్టు వేసి తప్పిన సీఎం రేవంత్ రెడ్డి శాపం తెలంగాణ ప్రజలకు తగలకుండా కాపాడాలని కోరుకున్నట్లు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు తెలిపారు. గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని యాదాద్రి శ్రీ లక్ష్మి నారసింహా స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. యాదాద్రి నర్సన్న కు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆగస్టు 15 లోగా రైతులందరికీ రుణమాఫీ చేస్తానని రేవంత్ రెడ్డి యాదాద్రి శ్రీలక్ష్మి నర్సింహా స్వామి మీద ఒట్టేసి రైతులను దగా చేసారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు ఎలాంటి కీడు జరగకూడదని పాప పరిహార పూజలు ని ర్వహించినట్లు చెప్పారు. వీరి వెంట నాయకులు దేశపతి శ్రీనివాస్, బూడిద బిక్షమయ్య గౌడ్, బాలరాజు యాదవ్, క్యామా మల్లేష్, కర్రె వెంకటయ్య, శ్రీకర్ రెడ్డి, రవీందర్ గౌడ్, తదితరులు ఉన్నారు.

# రాష్ట్రానికి వ్యవసాయ రంగం అభివృద్ధికి ఇక్రిశాట్ సహకారం...

**● అధిక దిగుబడినిచ్చే కొత్త వంగడాలపై పరిశోధనలు ముమ్మరం చేయండి..**

**● ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ జాక్వెలిన్ హ్యూతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..**

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 22 :** రాష్ట్రంలో వివిధ రకాల పంటలకు సంబంధించి అధిక దిగుబడినిచ్చే కొత్త వంగడాలపై పరిశోధనలను ముమ్మరం చేయాలని ప్రతిష్టాత్మక ఇక్రిశాట్ సంస్థకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. తెలంగాణలో వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందేలా పరిశోధనలు సాగాలన్నారు. అంతర్జాతీయ పంటల పరిశోధన సంస్థ ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జాక్వెలిన్ హ్యూ, బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర వ్యవసాయ రంగం అభివృద్ధి, కొత్త వంగడాలపై పరిశోధనలు తదితర సమాలోచనల నేపథ్యంలో సంస్థను సందర్శించాల్సిందిగా డైరెక్టర్ జనరల్ జాక్వెలిన్ హ్యూ ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. అందుకు అంగీకరించిన సీఎం త్వరలోనే ఇక్రిశాట్ క్యాంపస్ ను సందర్శిస్తానని తెలిపారు. భేటీలో పలువురు ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.1972లో హైదరాబాద్ కేంద్రంగా ఏర్పడిన ఇక్రిశాట్ (ఇంటర్నేషనల్ క్రాప్స్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ ది సెమీ–ఎరిడ్ ట్రాపిక్స్) కొత్త వంగడాల పరిశోధనల్లో ప్రపంచానికే మార్గదర్శక సంస్థగా కొనసాగుతోంది. ఇక్రిశాట్ కొలువైన తెలంగాణలోనూ ఆ సంస్థ సేవలను విస్తృతం చేయడం ద్వారా రాష్ట్ర వ్యవసాయ రంగానికి మరింత మేలు జరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది.



# రేవంత్ . కదిలిరా.. గ్రామాల్లో తేల్చుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను వెండపడుతామన్నారు. రైతు రుణమాఫీ అని మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలని, సీఎం డౌన్ డౌన్ అంటూ కేటీఆర్ నినదించారు. మూడు రోజుల క్రితం నర్మోడా గ్రామానికి వెళ్లానని.. గ్రామాల్లో ఇప్పుడు కళ తప్పిందని అక్కడి ప్రజలు అన్నారని చెప్పుకొచ్చారు.డిసెంబర్ 9 నాడు అధికారంలోకి రాగానే రైతు రుణమాఫి చేస్తానని సోనియా గాంధీ మీదా ఒట్టు వేసి చెప్పారని , రైతుల రుణమాఫి కావాలంటే రూ. 49 వేల కోట్లు ఖర్చు అవుతుందని బ్యాంకు అధికారులు చెప్పారని రేవంత్ కు కెటిఆర్ గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో దేవుల్ల మీద ఒట్టు పెట్టారని..చివరకు రైతు రుణమాఫి చేస్తామని చెప్పి మోసం చేశారని విమర్శించారు. **దేవుళ్లు అడుగుతున్నారు...** 'దేవుళ్ళు కూడా అడుగుతున్నారు.. రేవంత్ రెడ్డి ఎక్కడకి పోయాడని.. మమ్మల్ని మోసం చేశాడని.' అని తనదైన శైలిలో సీఎంపై విరుచుకుపడ్డారు కేటీఆర్. డబ్బులు లేక రైతు రుణమాఫీ విషయంలో కొర్రీలు పెట్టారని దుయ్యబట్టారు. రూ. 31 వేల కోట్లు అవసరమని కేబినెట్‌లో పెట్టారని.. బడ్జెట్‌లో చూస్తే రూ. 26 వేల కోట్లే పెట్టారని విమర్శించారు. ఇదే అంశంపై అసెంబ్లీలో తాము ప్రశ్నిస్తే తమ మైక్‌లు కట్ చేశారని కేటీఆర్ ఆరోపించారు. **చావు డబ్బులు కొడుతున్న రైతులు..** రైతు రుణమాఫీ కాలేదని రైతులందరూ ఇవాళ రేవంత్ రెడ్డి చావు డబ్బు కొడుతున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదన్నారు. కొండారెడ్డిపల్లి రైతుల దగ్గరకు పోదామని తాను సవాల్ చేస్తే.. తన సవాల్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వీకరించలేదు ఎద్దేవా చేశారు. కొండారెడ్డిపల్లిలో రైతు రుణమాఫి జరిగిందని రైతులు చెబితే తాను వెంటనే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అన్నారు. రూ. 7,500 కోట్లు మాత్రమే రైతు రుణమాఫీ జరిగిందని డిప్యూటీ సీఎం బట్టి బ్యాంకర్లతో అంటున్నారని.. ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ. 2 లక్షల రైతు రుణమాఫి చేయాల్సిందేనని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ పూర్తిగా చేసే వరకు వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. రైతుబంధు కోత పెట్టేందుకు కూడా రేవంత్ సర్కార్ సిద్ధంగా ఉందన్నారు. **సబితక్క టార్గెట్‌గా...** ఇదే సమయంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి అసెంబ్లీలో జరిగిన అవమానంపైనా కేటీఆర్ మాట్లాడారు. 'అసెంబ్లీలో సబితక్క పాపం ఒక్క మాట అనలేదు. ఇంట్లో దోమలు కుడుతున్నాయి.. ఇంటి బయలకు పోతే కుక్కలు కరుస్తున్నాయి అని అసెంబ్లీలో సబితక్క మాట్లాడింది. అక్కలను నమ్ముకుంటే నీ బ్రతుకు జూబ్లీ బస్టాండ్ అవుతుందని సబితమ్మను టార్గెట్ చేశారు రేవంత్. నిండు శాసనసభలో సబితక్కను అవమానించారు.' అని సీఎం రేవంత్ రెడ్డి తీరును తూర్పారబట్టారు.

# సీఎం రేవంత్‌కు కృతజ్ఞతలు చెప్పిన మంత్రి పొన్నం ప్రభాకర్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు22:** బీసీ, ఈబీసీ కళ్యాణ లక్ష్మి పథకానికి ప్రభుత్వం రూ.1225.43 కోట్లు నిధులు విడుదల చేసింది. 2024–25 బడ్జెట్‌లో కళ్యాణ లక్ష్మి పథకానికి రూ.2175.00 కోట్లు కేటాయించగా, మొదటి దశలో రూ.1225.43 కోట్లు విడుదల చేశారు. అయితే పెండింగ్ దరఖాస్తులతో పాటు తాజాగా అప్లై చేసుకున్న వారికి కూడా నిధులు రిలీజ్ చేశారు. కళ్యాణ లక్ష్మి కోసం ఇప్పటి వరకు 65,026 దరఖాస్తులు చేసుకోగా, గత ఆర్థిక సంవత్సరం 31 మార్చ్ వరకు మరో 31,468 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.వీటిలో ఎమ్మార్వో వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు 28,225 కాగా, ఆర్డీవో వద్ద 12,555 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. 208 దరఖాస్తులు వివిధ కారణాలతో రిజెక్ట్ అయ్యాయి. అధికారులు ఎంపిక చేసిన 24,038 దరఖాస్తులకు ఇప్పుడు నిధులు మంజూరు అయ్యాయి. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ బీసీ ల మీద ప్రేమతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు నిధులు రిలీజ్ చేశారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆ శాఖ మంత్రిగా తాను ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వెల్లడించారు.

# వైద్య ఆరోగ్య రంగాలపై యూనిసెఫ్ ఫీల్డ్ ఆఫీస్ చీఫ్ ముఖ్యమంత్రితో ప్రజాభవంలో, చర్చలు...



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 22:** డా.బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఐక్యరాజ్యసమితి అనుబంధ యునిసెఫ్ ఫీల్డ్ ఆఫీస్ చీఫ్ డాక్టర్ జలాలెమ్ టాఫెస్ కలిశారు. వైద్య, ఆరోగ్య రంగాలకు సంబంధించిన పలు అంశాలపై ఈ సందర్భంగా చర్చించారు.

# ఆదాని మెగా కుంభకోణంపై విచారణ

**● జెపిసితో విచారణ జరిపించాలి ● సెబీ ఛైర్మన్ రాజీనామా చేయాలి ● మంత్రి కోమటిరెడ్డి డిమాండ్ ● గన్‌పార్క్ నుంచి ఇడి ఆఫీస్ వరకు ర్యాలీ ● కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు22 :** తెలంగాణలో టీఆర్ఎస్ లేదు.. అది ఎప్పుడో బీజేపీలో కలిసిపోయిందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈడి ఆఫీస్ ముందు టీపీసీసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపట్టారు. గన్ పార్క్ నుండి ఈడీ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీతక్క, శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, ఎంపీలు, ఎమ్మెల్సీ లు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం కోమటి రెడ్డి మాట్లాడుతూ.. ఆదాని మెగా కుంభకోణం పై విచారణ జరపాలన్నారు. సెబీ చైర్మన్ అక్రమాలపై జేపీసీ వేయాలని, సెబీ చైర్మన్ రాజీనామా చేయాలని తెలిపారు. దోషులకు చట్టపరంగా శిక్షించాలనే డిమాండ్లతో ఈ ఆందోళన చేపట్టామన్నారు. మోడీ నల్లధనం తెస్తానని.. పేదల ఖాతాలో పదిహేను లక్షలు వేస్తానని 15 పైసలు కూడా వేయలేదన్నారు. అదానీ మాత్రం ప్రపంచంలోనే ధనవంతులు జాబితాలో చేర్చాడు మోడీ అని మండిపడ్డారు. రాహుల్ గాంధీ ప్రధాని కావడమే లక్ష్యంగా పనిచేద్దాం.. లేదంటే మోడీ ఈ దేశాన్ని నలుగురి చేతిలో పెట్టి నాశనం చేస్తారన్నారు. టీఆర్ఎస్, బీజేపీ ఒకటయ్యాయన్నారు. లేదంటే 14 ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలిచేదన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ లేదన్నారు. అది ఎప్పుడో బీజేపీలో కలిసిపోయిందన్నారు. మన పోరాటం బీజేపీ తోటే అన్నారు. మరోవైపు మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. సెబీ చైర్మన్ ని వెంటనే విధుల నుంచి తప్పించాలన్నారు. అదానీ ఆస్తులు అక్రమంగా పెంచడంపై న్యాయవిచారణ జరగాలన్నారు. అదానీ వ్యవహారంపై జేపీసీ తో విచారణ జరిపించాలన్నారు. మోడీని ఎవరు వ్యతిరేకిస్తే వాళ్లపై ఈడి దాడులు జరుగుతున్నాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కానీ ఆదాని అక్రమాస్తులపై ఎందుకు విచారణ జరగడం లేదన్నారు.

## లింగగిరిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు22:**మండల కేంద్రంలోని లింగగిరి గ్రామంలో దొంతిమాధవ రెడ్డి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ల పంపిణి కార్యక్రమాన్ని అధ్యక్షులు చిందం కుమార్, యువ నాయకుడు మరియు కాంగ్రెస్ శక్తియాప్ ఇన్చార్జిమాదరపు చరణ్ కుమార్ ఆధ్వర్యంలో కట్టమల్లు,వీరయ్య,వీరస్వామి,రాజు,ప్రవళిక లకు చెక్ ల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ సర్పంచ్, భాస్కర్, మాజీ ఎంపీటీసీ మాదారపు చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు బొమ్మనపెల్లి గణేష్,మాజీ ఎంపీటీసీ బూడిది పెద్ద వెంకన్న, మంద సోమయ్య, జక్కుల సాల్మన్,కుక్కల అశోక్, రాకం వెంకన్న, కుక్కల నర్సింహాస్వామి, పైడ్ల వెంకన్న, పసునూరి ప్రణయ్, మంద అఖిల్, మాదారపు ఎనోష్, మేడం శేఖర్, కుక్కల ప్రభాకర్,మేడం కుమార్,తాడేం శోభన్‌లు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ యూత్ సభ్యుల ఎన్నిక



**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు22:**సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ చెన్నారావుపేట మండల యూత్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో చెన్న రావుపేట మండలం సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటి యూ త్ అధ్యక్షులు దాసరి రాము పాల్గొని నూతన కమిటీని ఏర్పాటు చేయ దం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కమిటీ యూత్ ఉపాధ్యక్షులుగా అనుముల సందీప్,యూత్ ప్రధాన కార్యదర్శిగా దాసరి విజయకాంత్,మండల యూత్ కార్యదర్శిగా నూనె శ్రీనాథ్ నియమి తులయ్యారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



**తొలి అక్షరం/చెన్నారావుపేట(నర్సంపేట),ఆగస్టు22:** నర్సంపేట నియోజకవర్గంలో లక్నెపెల్లి గ్రామంలో వివాహానికి బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్,నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.నర్సంపేట పట్టణానికి చెందిన కీర్తిశేషులురాసమల్లసుధాకర్–జ్యోతి దంపతుల ప్రథమ కుమారుడు రాహుల్ రాజ్ కు లక్నెపెల్లి గ్రామానికి చెందిన బీసీ నాయకుడు లింగాల రాజు–కళావతి దంపతుల ఏక్కెక పుత్రిక వైష్ణవిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆయురా రోగ్యాలతో పాటు సుఖ సంతోషాలతో జీవితం కోనసాగిం చాలని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మనసారా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## గుడుంబా తయారు చేస్తే చట్టరీత్య చర్యలు: ఎస్సై మాలోత్ సురేష్

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు22:**గుడుంబా తయారు చేస్తే చట్టరీత్య చర్యలు తప్పవని ఎస్ఐ మాలోత్ సురేష్ హెచ్చరించారు.జిల్లా ఎస్పీ రామ్ నాథన్ కెకన్ ఆదేశాల మేరకు మండలంలోని దాసు తండాలో గురువారం దాడులు చేసి గుడుంబా తయారీ చేసే బెల్లం పానకం ధ్వంసం చేశారు.100 లీటర్లు బెల్లం పానకం ధ్వంసం చేసి,10 లీటర్లు గుడుంబా సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేష్ తెలిపారు.అనంతరం ఎస్సై సురేష్ మాట్లాడుతూ..మండలంలో గుడుంబా స్థావరాలపై, గుడుంబా తయారు చేసే వారిపై నిఘా పెట్టి ఆయన పేర్కొన్నారు.అనంతరం గుడుంబా వల్ల జరిగే అనర్థాలను పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది రమేష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎటువంటి ఆంక్షలు లేకుండా సంపూర్ణ ఋణమాఫీ చేయాలి

**- మాజీ జెడ్పి వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి**



**తొలి అక్షరం/దంతాలపల్లి,ఆగస్టు22:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలో ధర్నాలో పాల్గొన్న మాజీ జెడ్పి వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి ఆయన మాట్లాడుతూ..కేటీఆర్ పిలుపు మేరకు రెడ్యానాయక్ ఆదేశాల మేరకు మేము గురువారం ధర్నాలో పాల్గొనడం జరిగిందని అన్నారు.రుణమాఫీ అంశంలో దేవుని మీద ఒట్టు వేసి,ఏక కాలంలో రుణమాఫీ చేస్తామని,రేషన్ కార్డు కు సంబంధం లేకుండా పట్టా పాస్ బుక్ ఉంటే చాలు రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు రెండు లక్షల పైన ఉన్న వారికి రుణమాఫీ అమలు కాకపోవడం పై చాలా మంది రైతులు ఆందోళన చెందుతున్నారు.ఇంతవరకు వారికి ఏలాంటి గైడ్లయిన్స్ ఇవ్వకుండా ఉండాడాన్ని మేము చాలా వ్యతిరేకస్తున్నాం అని మాజీ జెడ్పి వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి చెప్పుకొచ్చారు.రైతు బందు పైసలు రుణమాఫీకి మల్లించినా రని,మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయిలో ఆందోళనలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మా పార్టీ రైతుల పక్షాన నిలబడి పోరాడుతాం అని ముఖ్యమంత్రి స్థాయిని మరిచి పెద్ద చిన్న తరతమ్యం లేకుండా మాట్లాడుతున్నరు అని ప్రతిపక్ష నేతగా మాట్లాడడం సమంజసం కాదు అని ఆయన హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు వోలాద్రి మల్లారెడ్డి,వీరబోయిన కిషోర్,గొడిశాల సంజీవరావు,ఊడుగుల వీరన్న,మంగీ రామ్మూర్తి,కోడి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైనా రుణమాఫీ కాలే

**-బిఆర్ఎస్ మండల మాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్**



**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు22:**అర్హులైనా రుణమాఫీ కాలే అని బిఆర్ఎస్ మాజీ మండల యూత్ అధ్యక్షులు బండి రమేష్ అన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం మూడు విడతల్లో రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేసి నప్పటికీ అర్హులైన రైతులకు రుణమాఫీ కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ. 2 లక్ష ల వరకు ఉన్న పంట రుణలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రుణమాఫీపై బ్యాంకర్లు,అధికారులు సరైన సమాధానం చెప్పడం లేదని ఆయన మండిపడ్డారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులందరికి రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఈసారి డోర్నకల్ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో సర్పంచులు జడ్పిటిసిలు ఎంపీటీసీలు వార్డు సభ్యులు మొత్తం బీఆర్ఎస్ పార్టీతో హవా అని ఆయన పేర్కొన్నారు.డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులు ఏ ఎమ్మెల్యే చేయలేదని ఆయన అన్నారు.ఇలాంటి నాయకుడు కావాలంటే మళ్ళీ సర్పంచులను గెలిపించుకుంటే గ్రామాలలో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.ద

# రుణామాఫీ చిత్తశుద్ధి లేని మాఫీ

- **రైతులు,బీఆర్ఎస్ నాయకులతో కలిసి ధర్నా**
- **రుణమాఫీ అందరికి అమలు చేయాలి**
- **బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్**

**తొలి అక్షరం/నర్సింలహులపేట,ఆగస్టు22:** రుణామాఫీ చిత్తశుద్ది లేని మాఫీ అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మైదం దేవేందర్ ఆరోపించారు.గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ఎదురుగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...రుణమాఫీ అందరికి అమలు చేయాలి,ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీని చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రుణామాఫీ చిత్తశుద్ది లేని రుణా మాఫీ అని తెలిపారు.ఎంత మందికి రుణామాఫీ ఇవ్వలో శాస్త్రీయంగా లేక్కలు లేకుండా చేశారన్నారు. రైతులు రుణాలు తీసుకుంటే పై ఉన్న వడ్డి చెల్లిస్తేనే రుణా మాఫీ అవుతుందని ఇప్పుడు అంటున్నారని మండిపడ్డారు. అనేక సంకేతిక కారణాలు చెబుకుంటూ కాలం వెల్లబుచ్చుతున్నారన్నారు.గత పది సంవత్సరాలు అదే రైతులు అదే ఎకౌంట్స్ ఉన్నాయి అప్పుడు లేని సంకేతిక కారణాలు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయన్నారు.రాజకీయంగా రుణామాఫీ చేశాం అని అనిపించుకోవాటానికే రుణా మాఫీ చేశారా. రుణామాఫీ ని నుండి రైతులకు విముక్తి కల్పించటానికి చేశారా%ౌ%?అని ప్రశ్నించారు. ఇలా చెయ్యటం మంచి పద్ధతి కాదన్నారు.చివరకు రైతు వరకు న్యాయం జరిగే వరకు ఆందోళ ఆగాదన్నారు.ఇది అంతం కాదు ఆరంభమే అన్నారు.వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం అని అన్నారు.నెలలు గడుస్తున్న ఎలాంటి ఉసు లేదని మండిపడ్డారు.కౌలు రైతులకు రైతు బందు అన్నారు అసలు రైతులకే దిక్కు లేదన్నారు. అర్హత కలిగిన రైతంగాన్ని రుణామాఫీ వెంటనే చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ సర్పంచ్ బండ బిక్షం రెడ్డి,మాజీ చైర్మన్ బొల్లం రమేష్, మాజీ మండల అధ్యక్షులు ఖాజమీయా,యూత్ అధ్యక్షుడు సురేష్,నాయకులు మాజీ ఎంపీటీసీ రవి,అజ్మీర వంశి,సీనియర్ నాయకులు సత్తిరెడ్డి,మల్లారెడ్డి,మాజీ సర్పంచ్లు యాకన్న,వెంకటేశ్వర్లు,మాజీ ఉపసర్పంచ్ కర్ల నాగన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి,వీరస్వామి, జగదీశ్వర్,విష్ణువర్ధన్ రెడ్డి,పటేల్ రామన్న గౌడ్, రమేష్,పలు గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మ పేరుతో మొక్కను నాటడం అదొక వరం

**- నాటుదాం ఒక మొక్క అమ్మ పేరు మీద అనే కార్యక్రమంలో ఎంపీడీవో శివాణి**



**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు22:** మండల కేంద్రంలోని ఉపాదిహమీ కార్యాలయఆవరణలో నాటుదాం ఒక చెట్టు అమ్మ పేరు మీద అనే కార్యక్రమంలో భాగంగా ప్రేమ్ హెల్పింగ్ ట్రస్టు కోర్డినేటర్ యాదగిరి ఆధ్వర్యంలోముఖ్యఅతిథిగా ఎంపీడీఓ శ్రీవాణి హాజరై పనస మొక్క నాటారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శివాని మాట్లాడుతూ.. అమ్మ పేరు మీద మొక్కనాటడం అనేది ఒక వరమనిఅన్నారు.చెట్లు నాటడమే కాదు వాటిని రక్షించాల్సి న బాధ్యత కూడా మనదే అన్నారు, అలాగే అమ్మలాలన అయితే ఎలా ఉంటుందో పెరిగిన చెట్టు నీడ కూడా అంతేహాయిగాఉంటుందన్నారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని ఎంచు కున్నందు కు ప్రేమ్ హెల్పింగ్ ట్రస్ట్ కోర్డినేటర్ యదగిరి ని ఎంపీడీవో శివాని అభినందించారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్, అయేషా, పర్వీన్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్,జూ నియర్ అసిస్టెంట్ సమ్మయ్య,టైపి స్టు.రజిత,టెక్నికల్ అసిస్టెంట్ సింగ్, ఫీల్డ్ అసిస్టెంట్, మోహన్,శ్రీదేవి,కళ్యాణి,ఇతర సిబ్బంది సారంగం,కవిత తదితరులుపాల్గొన్నారు.

## విద్యార్థినీలకు అధునాతన టెక్నాలజిలపై అవగాహన సదస్సు



**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు22:** మండల కేంద్రంలోని జయముఖి ఇంజ నీరింగ్ కళాశాలలో ఇఈఈఈ ఉమెన్ ఇన్ ఇంజినీరింగ్, హైదరాబాద్ సెక్షన్ వారు ప్రవేశపెట్టినటెక్ గర్ల్స్ కార్యక్రమాన్నీ జయముఖి ఇంజినీరింగ్ కాలేజ్‌లోని ఇ ఈఈఈ స్టూడెంట్ బ్రాంచ్ వారు చెన్నారావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ(కేజీబీవీ)బాలికల విద్యాల యం లోని 8,9వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు అధునాతన టెక్నాలజీ అయిన సైబర్ సెక్యూరిటీ, ఏఐఎంఎల్, ఐఓటి,నానో టెక్నాలజీ గురించి అవగాహన కల్పించి,ఇఓట్ ప్రాజెక్టు ప్రదర్శించి వాటిని ఇంటిలో,పంట పొలాల్లోఎలా వాడుకోవాలి క్లుప్తంగా వివరించారు.స్కూల్ విద్యార్థులకు సైబర్ క్రైమ్ గురించి దాని నుండి ఎలా కాపాడుకోవాలి వ్యక్తిగత సమాచారం పోటోలను సోషల్ మీడియాలో పెట్టడం వలన కలిగే సమస్యలను ప్రమాదం గురించి అవగాహన కల్పించారు.కొన్ని ఎలక్ట్రానిక్ అండ్ ఐఓటి కిట్లను స్కూల్లో డొనేషన్ చేశారు.పాల్గొన్న విద్యార్థులకు క్విజ్ నిర్వహించి దానిలో గెలుపొందిన వారికి బహుమతులను కళాశాల ఇఈఈఈ డబ్ల్యూ ఐ ఈఅడ్వైజర్ డా సంధ్యారాణి విద్యార్థులకు అందజేశారు.విద్యార్థులనుండి మంచి స్పందన వచ్చింద ని డాక్టర్ ఎస్ గౌతమీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఇఈఈఈ డబ్ల్యూ ఐఈ అడ్వైజర్ సంధ్యారాణి,డా.ఎస్ గౌతమీ,ఎంఆర్ఎల్ శ్రీధర్,స్కూల్ ప్రిన్సిపాల్ ఎం జ్యోతి,టీచర్స్ ఐఈఈఈ వాలంటీర్స్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు

**- 23 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల యువతకు 23న జాబ్ మేళా**



**తొలి అక్షరం/మానుకోట,ఆగస్టు22:** సెలెక్ట్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ (టాటా మోటార్స్ వారి ఆదీకృత డీలర్) వారు మహబూబాబాద్,మరిపెడ నందు గల శాఖలలో సేల్స్ ఎగ్జిక్యూటివ్,రిసెప్షనిస్ట్ ఖాళీల కొరకు అర్హత కల్గిన నిరుద్యోగ అభ్యర్థులకు(యువతకు)ఉద్యోగ అవకాశాలను కల్పించుటకు 23న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు.సంస్థలో ఉన్న పోస్టులకు 23 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల మధ్య వయసు గల అభ్యర్థులు డిగ్రీ అర్హతతో నెలకు 10 వేల నుండి 15 వేల వరకు వేతనంతో ఉపాధి అవకాశాలు కల్పించునని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.అర్హత,ఆసక్తిగల అభ్యర్థులు 23 న ఉదయం 10.30 గం. ల నుండి సాయంత్రం 2.00 గం.ల వరకు జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం, రూమ్ నెంబర్ 25,రెండవ అంతస్తు,సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(నూతన కలెక్టరేట్),కురవి రోడ్ నందు జరుగు జాబ్ మేళాకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు,రెజ్యూమ్ తో హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలనికొక ప్రకటనలో తెలియ పరిచారు.మరిన్ని వివరాలకు సంస్థ హెచ్.ఆర్.ఫోన్ నెం.8008017487 ద్వారా సంప్రదించగలరని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.సమాచార పౌరసంబంధాల శాఖ,జిల్లా అధికారి కార్యాలయం మహబూబాబాద్ వారిచే జారీ చేయనైనది.

# బీజేపీ పార్టీ బలోపేతానికి కొత్త కార్యవర్గ నియామకాలు

**- జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో...**



**తొలి అక్షరం/మానుకోట,ఆగస్టు22:** మానుకోట జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బుధవారం ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గం సభ్యులు గంగాధర్ జనార్ధన్ పరికిపండ్ల అశోక్ ల సలహా మేరకు ఓబీసీ మోర్చా మానుకోట జిల్లా మరిపెడ మండల కార్యవర్గ నియామకాలు మహబూబాబాద్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియమించారు.నూతన కార్యవర్గంలో పులి శ్రీనివాస్ ను –సోమశేఖర్ ను ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా,అలాగే మరిపెడ మండలం ఓబిసి మోర్చా కార్యదర్శిగా రేక అశోక్ ను,మరిపెడ మండల కార్యదర్శిగా, మరిపెడ టౌన్ అధ్యక్షులుగా బొమ్మనపల్లి నాగరాజును నియమించారు.ఈ సందర్భంగా నూతనంగా జిల్లా ఓబిసి మోర్చ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన పులి శ్రీను మాట్లాడుతూ పార్టీ బలోపేతానికై అహర్నిశలు కృషి చేస్తానని మండలాల వారిగా కమిటీలు వేస్తానని నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన ఈ అవకాశానికి న్యాయం చేస్తూ ఎల్లవేళలా నాపై వారి సలహాలు తీసుకుంటూ వారి సలహాల మేరకు కార్యక్రమాలు నిర్వహిస్తానని గ్రామ గ్రామాన పార్టీని బలోపేతం చేసేటందుకు కృషి చేస్తానని అన్నారు.పై వారి నియామకం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు,జిల్లా అధ్యక్ష కార్యదర్శుల సూచనలతో నియామకాలు చేయడం జరిగిందన్నారు.



# రాజకీయ లబ్ధి కోసమే ఎర్రబెల్లి రైతులను గందరగోళంలో పడేస్తున్నారు

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్**

**తొలి అక్షరం/పెద్దవంగర,ఆగస్టు22:** రాజకీయ లబ్ధి కోసం కొందరు రైతులను గందరగోళంలో పడేసే మాటలు మాట్లాడుతున్నారని,రుణమాఫీ విషయంలో అన్నదాతలు ఆందోళన చెందవద్దని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్ అన్నారు.గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ....రాజకీయ లబ్ధి కోసం రైతులను గందరగోళంలో పడేసే మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఏనాడూ రైతుల గురించి మాట్లాడనివారు ఇప్పుడు రైతు జపం చేస్తున్నారని,వారి మాటల నమ్మి మోసపోవద్దన్నారు. గడిచిన అయిదేళ్ళ కాలంలో మంత్రిగా ఉండి రైతులను పట్టించుకున్న పాపన పోలేదన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో రేషన్ కార్డుల పంపిణీ చేయకపోవడం వల్ల ఇప్పుడు కుటుంబసభ్యులను నిర్ధారణ చేయడం కష్టంగా మారినందున ఈనెల 16 నుంచి వ్యవసాయ శాఖ అధికారులు ఇంటింటికి వెళ్లి



కుటుంబసభ్యులను గుర్తించడం ప్రారంభించారని తెలిపారు. రైతు వేదికలకు ఒక్కో అధికారిని,బ్యాంక్‌ల బ్రాంచ్‌ల వారీగా ఒక అధికారిని,మండలానికి ఒక అధికారిచొప్పున నియమించామని, ఎవరికి రుణమాఫీ జరగలేదో వారంతా సంబంధిత మండల వ్యవసాయ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని హితవు పలికారు. గత ప్రభుత్వంలో లక్షలోపు రుణ మాఫీ సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 70 లక్షల మంది రైతులు ఉంటే, ఎన్నికల నోటిఫికేషన్ జారీకి వారం రోజుల ముందు హడావుడిగా తూతుమంత్రంగా కేవలం 40 లక్షల మందికే రుణమాఫీ చేశారని, వాళ్ళు ఇప్పుడు శ్రీరంగనీతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉండి లక్ష రుణమాఫీ అని సగం కూడా మాఫీ చేయకుండా కేవలం 16 లక్షల ఖాతాలో 11 వేల కోట్లు జమ చేసి, ఇప్పుడు ఉత్త ప్రగల్బాలు పలుకుతున్నారని ప్రతిపక్షాలపై మండిపడ్డారు. కేవలం అధికారంలోకి వచ్చిన 8 నెలల వ్యవధిలోనే తాము రెండు లక్షల రుణమాఫీ చేయడాన్ని ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక నిర్లజ్జగా, నిస్సిగ్గుగా రైతులను ప్రేరేపించి ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు తప్పుదారి పట్టించే నీచ సంస్కృతిని మానుకోవాలని విపక్షాలకు సూచించారు. రైతుల గురించి ఆలోచనలు చేయనివారు ఇప్పుడు రైతు జపం చేస్తున్నారని, రైతులను రెచ్చగొట్టి ఆందోళనకు ఉసిగొల్పే దురాలోచన మంచిది కాదన్నారు. ముత్తినేని శ్రీనివాస్,వెంకన్న నాయక్,సోమన్న నాయక్,రాజు యాదవ్,సతీష్, వేణు,దాసరి శ్రీనివాస్,లింగమూర్తి,హరికృష్ణ,గోపాల్ నాయక్,పాండు నాయక్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

---

# కాంగ్రెస్ రుణమాఫీ పెద్ద మోసం: మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,ఆగస్టు22:** తొర్రూర్ మండల కేంద్రంలో ఖమ్మం వరంగల్ జాతీయ రహదారి మీద బిఆర్ఎస్ మండల మరియు పట్టణ పార్టీ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ... ఆంక్షలు లేకుండా రైతులందరికీ రూ.2 లక్షల రుణమాఫీ చేయాలనే డిమాండ్‌తో జాతీయ రహదారి మీద రైతులతో కలిసి బీఆర్ఎస్ పార్టీ భారీ ధర్నా చేసిన భారీ ఎత్తున రైతులు పాల్గొని స్థానిక బ్యాంకులో ధర్నా నిర్వహించారు.నిజమైన రైతులకు న్యాయం జరగాలని గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. రుణమాఫీ ఎగ్గొట్టి రైతులతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని అన్నారు. మొదటగా రైతు రుణమాఫీకి 49,500 కోట్లు అవసరం అని చెప్పి,మళ్లీ మాట మార్చి కేబినెట్లో 31 వేల కోట్లు సరిపోతాయని చెప్పి, మళ్లీ మాట మార్చి బడ్జెట్లో కేటాయించింది కేవలం 26 వేల కోట్లు మాత్రమే ఇందులో కూడా మూడు విడతల వారీగా చివరగా చేసిన రుణమాఫీ కేవలం 17



వేల కోట్లు మాత్రమే ఈ విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం మాటిమాటికి మాట మార్చి రైతులను మోసం చేస్తున్న విషయాన్ని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.రుణమాఫీ కాక ఆందోళనలో ఉన్న లక్షలాది మంది రైతులకు తాము తమ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అలాగే ఈ సందర్భంగా రైతులు పిలుపునిచ్చినటు వంటి ధర్నాకు తాను మద్దతు తెలుపుతున్నానని తెలిపారు.ఆరు కాలం కష్టపడి పండించిన రైతుకు ఈ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి రైతుల పట్ల చిన్నచూపు చూస్తూనే ఉంది,పాలకుర్తి నియోజకవర్గం లో కనీసం పంట పండించుకునేందుకు రైతులకు సాగునీరు కూడా అందియ లేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది.



వెంటనే ప్రభుత్వం దిగివచ్చి పూర్తిగా రుణమాఫీ చేసి అలాగే రైతులకు సాగునీరు అంది ఇవ్వాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో పొనుగోటి సోమేశ్వరరావు,మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళ శ్రీనివాస్ మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్ కుర్ర శ్రీనివాస్ హనుమండ్ల ప్రదీప్ రెడ్డి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు కర్నే నాగరాజు జంప రవి శ్యామకూరి ఐలయ్య పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు ముఖ్య నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు రుణమాఫీ కానీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

# రైతులకు రుణమాఫీ అమలు కాకపోవడంపై భగ్గుమన్న మండల బీఆర్ఎస్ పార్టీ

**- చెన్నారావుపేట మండల కేంద్రంలో భారీ ధర్నా**

**- అర్హతలున్న రైతులందరికీ రుణమాఫీ చేయాల్సిందే**

**- మాజీ జడ్పిటిసి పత్తి నాయక్**

**తొలి అక్షరం/చెన్నారావుపేట,ఆగస్టు22:** కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో ఆంక్షలు పెడుతూ పూర్తి స్థాయిలో అమలు కాకపోవడంపై తెలంగాణ తల్లి విగ్రహంపై అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ తల్లి విగ్రహం పట్ల అవమానకరంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన తీరుపై తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం రైతులకు రుణమాఫీ కాకపోవడంపై చెన్నారావుపేట మండల కేంద్రంలో భారీ ధర్నాను చేపట్టారు. ఈ సందర్భంగా



మాజీ జడ్పిటిసి పత్తి నాయక్ మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం రైతులకు రుణమాఫీ అని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆంక్షలు పెడుతూ రాష్ట్రంలో సగం మందికి కూడా అమలు చేయకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ పార్టీ తరుపున ఇది ఆరంభం మాత్రమేనని హెచ్చరించారు.ముఖ్యమంత్రి మాట, మంత్రుల మాట పూటకో మాట లెక్క ఉందని అన్నారు.ఆగస్టు నెల పూర్తవుతున్న రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఇవ్వకపోవడం ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో రైతులుకు రుణమాఫీకి అర్హులుగా ఉంటే దీనిలో సగం మందికి కూడా రుణమాఫీ అమలు కాకపోవడం శోచనీయమని అన్నారు.రైతులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా పూర్తిస్థాయిలో లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున రైతులకు అండగా నిలబడి ధర్నా నిరసన.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కోఆప్షన్ మెంబర్ రఫీ,సర్పంచులు కుమారస్వామి,జయ జనార్ధన్,పార్టీ సీనియర్ నాయకులు యాకయ్య, వెంకటేశ్వర్లు ,కందిక విజయ్,సాదు నర్సింగరావు,సాంబయ్య,బోడ మురళి నాయక్,మూడు రమేష్,సుదర్శన్,దేవ్ సింగ్,జంగిలీ కిరణ్, నవీన్, సుదర్శన్,సతీష్,సాగర్,రాజేందర్,రాజు, పసునూరి నవీన్ రాజకుమార్, మంజు, దంజి, బాబురావు,యాకూబ్,ముఖ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---

# అక్షర అగ్గి బరాట సోయాబుల్లాఖాన్‌కు సుబ్లేడులో ఘనంగా వర్ధంతి

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,ఆగస్టు22:** సోయాబుల్లాఖాను ఖమ్మం జిల్లా సుబ్లేడ్ గ్రామంలో జన్మించిన కలం యోధుడు తెలంగాణ తొలి తరం కవి విమర్శకుడు పత్రిక సంపాదకుడు ఇమ్రేజ్ ఉర్దూ పత్రిక వ్యవస్థాపకులు కత్తి కన్నా కలం గొప్పదని నమ్మి నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకించి వారి ఆగడాలను వారి ఆకృత్యాలను ఎప్పటికప్పుడు పత్రిక ద్వారా తెలంగాణ ప్రజలలో చైతన్యం కలిగించాడు వారి ఆగడాలని ఎండగెట్టాడు దీనికి అప్పటి నిజాం పెంపుడు కుక్క కాసిం రిజ్వి గుండాలు అత్యంత కిరాతకంగా రెండు చేతులు నరికి దాడి చేసి చంపారు.దేశం కోసం ధర్మం కోసం తన కుటుంబాన్ని కూడా వదిలి చివరికి తన ప్రాణాలను కూడా పణంగా పెట్టిన విప్లవ యోధుడు సోయాబుల్లాఖాన్ 76వ వర్ధంతి సుబ్లేడు లో ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా సుబ్లేడ్ గ్రామంలో సోయాబుల్లాఖాన్ కీర్తి ప్రతిష్టలు ఎల్లకాలము అజయంగా ఉంటాయని అంతటి దేశ ప్రఖ్యాతిగాంచినటువంటి వ్యక్తి మన సుబ్లేడ్ గ్రామవాసి కావటము మన అదృష్టమని వక్తలు అభిప్రాయపడ్డారు.తెలంగాణ అమరులను అనునిత్యం స్మరించుకుంటూ వారు అడుగుజాడల్లో ముందు తరాలను నడిపించాలని వారి అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో



వశపొంగు వీరన్న,గండమల్ల సుందరు,కామల్ల వీరయ్య,పోలేపొంగు బాలరాజు, గుంజ ఎలమంద,పూలపొంగు వీరస్వామి,కంచం వీరన్న,దామల్ల సుధాకర్,గంధసిరి సత్యం,వశపంగు గురవయ్య,పోలపొంగు ఉపేందర్,ఎడెల్లి వెంకన్న, గ్రామస్తులు అందరూ పాల్గొన్నారు.

---

## మనస్తాపంతో బాలిక ఆత్మహత్య

**తొలి అక్షరం/పాపన్నపేట,ఆగస్టు22:** మనస్తాపంతో ఓ బాలిక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని టేక్మాల్ మండలంలోని బోడగట్టు గ్రామంలో చోటు చేసుకుంది.స్థానికులు, పోలీసుల కథనం మేరకు..పాపన్నపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని టేక్మాల్ మండలం బోడగట్టుకు చెందిన మల్లేశం కూతురు కందిపల్లి చందూ (14) గత తొమ్మిది నెలల క్రితం ఆమె తల్లి నింగమని అనారోగ్యంతో మృతి చెందింది.దీంతో అప్పటి నుండి తల్లి గురించి బాధపడుతుండేది.మనస్తాపం చెందిన చందూ బుధవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో గదిలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది.తరువాత ఇంట్లోకి వచ్చిన కుటుంబ సభ్యులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.ఆమె తండ్రి మల్లేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.ద

## పాపన్నపేటలో బంద్ ప్రశాంతం




**తొలి అక్షరం/పాపన్నపేట,ఆగస్టు22:** హిందూ ఐక్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన పాపన్నపేట మండల బంద్ ప్రశాంతంగా ముగిసింది. బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ ఈ బంద్ చేపట్టారు. గురువారం ఉదయం నుంచే మండల కేంద్రంలోని వ్యాపార సంస్థలను స్వచ్ఛందంగా మూసి ఉంచారు. ప్రైవేటు విద్యాసంస్థలు సెలవు ప్రకటించాయి. హిందూ ఐక్య సంఘాల నాయకులు కార్యకర్తలు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ మండల అధ్యక్షుడు ప్రవీణ్, బజరంగ్దళ్ మండల అధ్యక్షుడు బోల కృష్ణ లు మాట్లాడుతూ..బంగ్లాదేశ్ లో హిందువులపై మారణకాండ జరుగుతుందని, మారణకాండ, ఆకృత్యాలను నివారించే విధంగా ఆ దేశంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు.ఆయా కార్యక్రమాల్లో హిందూ ఐక్య సంఘాల నాయకులు చరణ్, భాను,దుర్గాప్రసాద్,శ్రీకాంత్,శ్రీను,జగదీష్‌లు పాల్గొన్నారు.

## దాట్ల గ్రామంలో శ్రీ సీతారాముల ఆలయం శంకుస్థాపన

**- దాట్ల శ్రీ రామాంజనేయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు - ముఖ్యఅతిథిగా దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),ఆగస్టు22:** దంతాలపల్లి మండలం దాట్ల గ్రామంలో గురువారం దాట్ల శ్రీరామాంజనేయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల ఆలయం శంకుస్థాపన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దంతాలపల్లి ఎస్సై పిల్లల రాజు పాల్గొన్నారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ....హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కరు కాపాడాలని ఆయన కోరారు.దాట్ల శ్రీ రామాంజనేయ కమిటీ అధ్యక్షుడు నర్కుటి చిన్న వెంకన్న మాట్లాడుతూ ప్రతి హిందూ ప్రతి ఒక్క ఊర్లో శ్రీ సీతారాముల ఆలయం నిర్మించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.శ్రీరామాంజనేయ దళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పత్తి లక్ష్మణ్ మాట్లాడుతూ. శ్రీ సీతారాముల మందిరానికి ముందు గేటు మా సంఘం తరఫున డొనేషన్ ఇస్తామని తెలిపారు.దాట్ల గ్రామ ప్రజలు మాగ్రామంలో సీతారాముల ఆలయం నిర్మించడం చాలా సంతోషమని శ్రీ రామాంజనేయ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. దాట్ల గ్రామ మాజీ సర్పంచ్ కోమ్మినేని రవీందర్, దాట్ల మాజీ ఎంపీటీసీ కోమ్మినేని సతీష్, శ్రీరామాంజనేయ కమిటీ సభ్యులు మోటం చిన్న వెంకన్న, నర్కుటి మంగయ్య, న ర్కుటి రాఘవులు,టేకి శ్రీనివాస్, పేర్ల శంకర్,మిరియాల వెంకన్న, పేర్ల సమ్మయ్య, గుడి పూజారిలు నర్కుటి అబ్బస్వామి,(ఎస్ జి) సూపర్ మార్కెట్ అధినేత టేకు సమ్మయ్య,బేడ (బుడగ)జంగం కుల పెద్ద మనుషులు బాలకాలు శ్రీరామాంజనేయ దళ్ సంస్థ కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు తోట శ్రీనివాస్,సెక్రటరీ పేర్ల వీరస్వామి, సలహాదారుడు పేర్ల ముత్తయ్య, ప్రచారక్ అధ్యక్షుడు తుర్పాటి కోటేష్,క్యాషియర్ కిన్నెర వెంకటేష్,రాష్ట్ర సెక్రటరీ తూర్పాటి సుబ్రహ్మణ్యం, తూర్పాటి అశోక్,శ్రీరామ దళ్ ధర్మ జాగరణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రసాద్,కమిటీ సభ్యులు విశాల్, రాజేందర్,దాట్ల గ్రామ ప్రజలు,తొలి అక్షరం తెలుగు దినపత్రిక రిపోర్టర్ పస్తం సాంబ తదితరులు పాల్గొన్నారు.



# భారత్, ఇంగ్లండ్ మధ్య అయిదు టెస్టుల సిరీస్

**- షెడ్యూల్‌ను ప్రకటించిన బీసీసీఐ**



భారత్ వర్సెస్ ఇంగ్లండ్ మధ్య జరగనున్న అయిదు టెస్టుల సిరీస్ షెడ్యూల్ విడుదలైంది. బీసీసీఐ, ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు గురువారం ఈ వివరాలను ప్రకటించాయి. వచ్చే ఏడాదిలో జూన్ 20న లీడ్స్ వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానుంది. జులై 31న లండన్ వేదికగా చివరి టెస్టు ఆడనుంది. వచ్చే నెల నుంచి ఆగస్టు-2025 వరకు భారత్ మొత్తంగా 15 టెస్టులు ఆడనుంది. స్వదేశంలో బంగ్లాదేశ్‌తో రెండు టెస్టులు, న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. అనంతరం ఈ ఏడాది నవంబర్‌లో ఆస్ట్రేలియా పర్యటనలో, వచ్చే ఏడాది జూన్‌లో ఇంగ్లండ్ పర్యటనలో టీమిండియా అయిదు టెస్టుల చొప్పున రెండు సిరీస్‌లు ఆడనుంది. ఇంగ్లండ్ పర్యటన ప్రారంభానికి ముందు వరల్ట్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ కూడా జరగనుంది. ఇంగ్లండ్ పర్యటనలో భారత్ టెస్టు సిరీస్ విజయం సాధించి 17 ఏళ్లు గడిచింది. చివరిగా 2007లో టీమిండియా విజయం సాధించింది. గత ఇంగ్లండ్ పర్యటనలో 2021లో అయిదు టెస్టుల సిరీస్‌ను 2-2తో సమం చేసింది. ఈ సిరీస్‌లో అయిదో టెస్టు ప్రారంభానికి కొన్ని గంటల ముందు వాయిదా పడిన విషయం తెలిసిందే. అప్పటికీ భారత్ 2-1తో ఆధిక్యంలో ఉంది. రీషెడ్యూల్‌లో దాదాపు ఏడాది తర్వాత ఆడిన చివరి టెస్టులో భారత్ ఓటమిపాలై సిరీస్‌ను డ్రాగా ముగించింది. కాగా, వచ్చే ఏడాదిలో జరగనున్న ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌తో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్-4 ప్రారంభం కానుంది.భారత్ వర్సెస్ ఇంగ్లండ్ షెడ్యూల్ ఇదే..తొలి టెస్టు- జూన్ 20 నుంచి 24, వేదిక: లీడ్స్‌రెండో టెస్టు - జులై 2 నుంచి 6, వేదిక: బర్మింగ్‌హామ్‌మూడో టెస్టు - 10 నుంచి 14, వేదిక: లండన్ నాలుగో టెస్టు - జులై 23 నుంచి 27, వేదిక: మాంచెస్టర్ ఐదో టెస్టు - జులై 31 నుంచి ఆగస్ట్ 4, వేదిక: లండన్

# ఆంక్షలు లేకుండా అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలి

**- రేవంత్ రెడ్డిపై ఫైర్ అయిన ఫైర్ బ్రాండ్ డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ - మాజీ మహబూబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు - రేవంత్ రెడ్డి మాయమాటలు నమ్మి ఓట్లు వేసినందుకు రైతులు హరిగోస పడుతున్నారు - ఎన్నికలకు ముందు 2 లక్షల సంపూర్ణ రుణమాఫీ అని చెప్పి ఇప్పుడు సగం మాఫీ చేశారు - రైతుని గోస పెట్టిన ప్రభుత్వం ఏది బాగుపడదు వచ్చేసారి కూలిపోతుంది**



**తొలి అక్షరం/మరిపెడ,ఆగస్టు22:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ రెండు లక్షల రుణమాఫీ కానీ రైతులు పడుతున్న ఇబ్బందులు చూసి వారికి మద్దతుగా మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు ధర్నా నిర్వహించారు ఈ ధర్నాలో స్వచ్ఛందంగా అన్ని గ్రామాల రైతులు పాల్గొన్నారు వారిని ఉద్దేశించి డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ..ప్రజలకు మాయ మాటలు చెప్పి లేనిపోనివి సాధ్యం కానీ హామీలు మ్యానిఫెస్టోలో పెట్టి ప్రజలను మభ్యపెట్టి పథకాల పేరుతో అధికారంలోకి వచ్చారు అన్నారు.అని ఎద్దేవా చేశారు రేవంత్ రెడ్డి చీఫ్ మినిస్టర్ కాదు చీప్ మినిస్టర్ అన్నారు ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తా హరీష్ రావు రాజీనామా చేయాలి అని సవాల్ విసిరావు ఇక్కడ ఉన్న రైతులలో ఏ ఒక్కరు నాకు పూర్తిగా రుణమాఫీ అయింది అని చెప్పిన సరే హరీష్ రావుతో మేము రాజీనామా చేపిస్తం మరి కాకపోతే నువ్వు సీఎం పదవికి రాజీనామా చేస్తావా రేవంత్ రెడ్డి అని సవాల్ విసిరారు అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 500 గ్యాస్ సిలిండర్ ఇస్తా అన్నావు మహిళలకి 2500 రూపాయలు అకౌంట్ లో వేస్తా అన్నావు 2 లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు చేస్తా అన్నావు డబల్ బెడ్ రూమ్ ఇల్లులు ఎవరి స్థలంలో వాళ్లకే ఇస్తా అన్నావు కౌలు రైతులకి పెట్టుబడి సహాయం చేస్తా అన్నావు రైతుబంధు వేస్తా అని చెప్పి ఏదో మొక్కుబడిగా ఒక విడత వేసి ఇంతవరకు రెండో విడత పెట్టుబడి సహాయం రైతులకి వెయ్యలేదు మహిళలకు పెళ్లి చేసుకుంటే లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తా అన్నావు ఇంతవరకు ఆ ఊసే లేదు ఇలాంటి సాధ్యం కానీ హామీలు ఎన్నో ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చావు కేంద్రంతో పోరాడుతున్నట్టు రాష్ట్రంలో డ్రామాలు చేస్తున్నాడు రేవంత్ రెడ్డి ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ అన్నట్టుగా ఉంది నీ వ్యవహారం ఇప్పటికైనా రైతులకు రుణం ఎంతైనా ఉండనివ్వు రెండు లక్షలు రుణమాఫీ చేయాల్సిందే ప్రజల పక్షాన ఇప్పటినుంచి పోరాటం చేయడానికి మేము సిద్ధంగా ఉన్నాం అన్నారు. డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఎంపీపీ అరుణ రాంబాబు జడ్పిటిసి శారదా రవీందర్ మున్సిపాలిటీ చైర్మన్ సింధురా రవి టిఆర్ఎస్ పార్టీ నాయకులు అచ్యుతరావు మాజీ ఎంపీపీ గడ్డం వెంకన్న మండల నాయకులు వార్డు కౌన్సిలర్లు అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**- జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి**

**తొలి అక్షరం/నర్సింహులపేట,ఆగస్టు22:** ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును గోపతండ గ్రామపంచాయతీకి చెందిన భూక్య కవిత ఇటీవల కాలంలో అనారోగ్యంతో బాధపడుతు హాస్పిటల్ నిమిత్తం అయినా ఖర్చు డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకోగా విడుదలైన చెక్కును గోపతండ గ్రామ పార్టీ అధ్యక్షులు రాజేందర్ నాయక్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి చేతుల మీదిగా గోప తండాలో గురువారం వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజాపాలనని ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలకు పాలన చేరవేయడమే లక్ష్యంగా పార్టీ కార్యకర్తలు క్యాడర్ పనిచేస్తున్నది అని అన్నారు.అభివృద్ధి పథకాలు స్వ యంగా ఇంటి వద్దకే వచ్చి ఇస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తండా యూత్ నాయకులు గ్రామ పెద్దలు,కాంగ్రెస్ శ్రేణులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.



# నూతన గ్రామ పార్టీ ఎన్నిక అధ్యక్షులుగా అజ్మీర రమేష్

**తొలి అక్షరం/నర్సింహులుపేట,ఆగస్టు22:** మండలంలోని గోపాతండా గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులుగా అజ్మీరా రమేష్ నాయక్, యూత్ అధ్యక్షులు గా రమేష్ (దామ ) లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికలను సహకరించి, కాంగ్రెస్ జెండా వేసి అభినందించిన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, పెద్దనాగారం స్టేజ్ మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి, మండల నాయకులు అజ్మీరా రాజేందర్ నాయక్, గ్రామ నాయకులు పాప నాయక్,రామారావు, భద్రు నాయక్ బంగార్య చంద్రు నాయక్, సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి. అనంతరం బొబ్బ సోమిరెడ్డి మాట్లాడుతూ... ఎమ్మెల్యే రామచంద్రనాయక్. మండల అధ్యక్షులు రమేష్ ఆదేశాల మేరకు గ్రామ ఎన్నిక జరిగినట్లు ఆయన తెలిపారు ఆయనతోపాటు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బుమ్రా కంటే అత్యుత్తమ పేసర్ ఎవరూ లేరు..

**- న్యూజిలాండ్ కెప్టెన్ ప్రశంసలు!**

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాపై న్యూజిలాండ్ పేస్ బౌలర్ కమ్ కెప్టెన్ టిమ్ సౌథీ ప్రశంసలు కురిపించాడు. ప్రస్తుత క్రికెట్‌లో బుమ్రా కంటే మరెవరూ బెటర్‌గా లేరని అభిప్రాయపడ్డాడు. తీవ్రమైన గాయంతో ఇబ్బందిపడిన బూమ్ బూమ్.. కోలుకొని వచ్చాక పునరాగమనం ఘనంగా చాటాడన్నాడు. ప్రస్తుతం బుమ్రా అత్యుత్తమ వెర్షన్‌ను చూస్తున్నామని సౌథీ చెప్పుకొచ్చాడు. బుధవారం ముంబైలో జరిగిన సియట్ అవార్డుల కార్యక్రమంలో సౌథీ పాల్గొన్నాడు. 'తీవ్రమైన వెన్ను గాయంతో ఇబ్బందిపడిన జస్ప్రీత్ బుమ్రా కోలుకొని వచ్చి పునరాగమనం ఘనంగా చాటాడు. గతంలో కంటే ఇప్పుడు అత్యంత ప్రమాదకార బౌలర్‌గా మారాడు. గాయం ముందు కంటే ఇప్పుడు చాలా సౌకర్యవంతంగా కనిపిస్తున్నాడు. అనుభవం అతడికి కలిసివస్తోంది. ఆటను అర్థం చేసుకోవడంలో ఎంతో పరిణతి సాధించాడు. ప్రస్తుతం బుమ్రా అత్యుత్తమ వెర్షన్‌ను చూస్తున్నాం. మూడు ఫార్మాట్లలో అద్భుతంగా ఆడుతున్నాడు. ప్రస్తుత క్రికెట్‌లో బుమ్రా కంటే అత్యుత్తమ పేసర్ ఎవరూ లేరని నా ఉద్దేశం' అని టిమ్ సౌథీ అన్నాడు. 2023 వన్డే ప్రపంచకప్ నుంచి 2024 టీ20 ప్రపంచకప్ వరకు జస్ప్రీత్ బుమ్రా తీరిక లేకుండా మ్యాచ్‌లు ఆడాడు. దీంతో బీసీసీఐ సెలెక్టర్లు అతడికి విశ్రాంతిని ఇచ్చారు. ఇటీవల ముగిసిన శ్రీలంక పర్యటనకు అతడిని ఎంపిక చేయలేదు. వచ్చే నెలలో బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌కు దూరంగా ఉంటాడని క్రికెట్ వర్గాలు అంటున్నాయి. న్యూజిలాండ్ టెస్టు సిరీస్‌లో బుమ్రా బరిలోకి దిగే అవకాశాలు ఉన్నాయి. ఆపై ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో ఆడనున్నాడు.




# మాట ఇచ్చిన ప్రకారం కప్ కొట్టాం.. మరో రెండు లక్ష్యాలు ఉన్నాయి!



టీ20 ప్రపంచకప్ 2024 ముందు బార్బడోస్‌లో భారత జెండాను ఎగురవేస్తాం అని

అభిమానులకు బీసీసీఐ కార్యదర్శి జై షా మాట ఇచ్చారు. కెప్టెన్ రోహిత్ శర్మ నాయకత్వంలోని భారత జట్టు టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. తన మాట నిజమైనట్లు బుధవారం ముంబైలో జరిగిన వార్షిక సియట్ క్రికెట్ అవార్డుల కార్యక్రమంలో జై షా గుర్తు చేశారు. మరో రెండు లక్ష్యాలు టీమిండియా ముందు ఉన్నాయని చెప్పారు. ఛాంపియన్స్ ట్రోఫీ, టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో విజయం భారత్ లక్ష్యాలని, ఈ రెండింటినీ రోహిత్ సారథ్యంలోనే సాధించాలని ఆకాంక్షించారు. సియట్ క్రికెట్ అవార్డుల కార్యక్రమంలో జై షా మాట్లాడుతూ%ూ% 'అందరికీ ఒక విషయం గుర్తు చేద్దామనుకుంటున్నా. టీ20 ప్రపంచకప్ ప్రారంభానికి ముందు రోహిత్ శర్మ మన జాతీయజెండాను బార్బడోస్ వేదిక వద్ద నిలబెడతాడని చెప్పా. చెప్పినట్లే మన కెప్టెన్ చేశాడు. 140 కోట్ల ప్రజల ఆశీర్వాదాలు జట్టుకు ఉన్నాయి. వచ్చే ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ, టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ ఉన్నాయి. ఆ రెండు భారత జట్టు ముందున్న లక్ష్యాలు. రోహిత్ వాటిని కూడా సాదిస్తాడనే నమ్మకం ఉంది' అని ధీమా వ్యక్తం చేశారు. 'ఈ ఏడాది అక్టోబర్‌లో మహిళల టీ20 ప్రపంచకప్ కూడా ఉంది. భారత జట్టు బాగుంది. తప్పకుండా మనం మరో కప్ కొడతాం. ఎక్సెలెన్స్ ఇన్ స్పోర్ట్స్ అడ్మినిస్ట్రేషన్ అవార్డును మహిళా క్రికెట్ జట్టుతో పాటు 2023 పురుషుల వన్డే ప్రపంచ కప్ రన్నరప్, 2024 టీ20 ప్రపంచకప్ విజేత అయిన భారత క్రికెటర్లకు అంకితం చేస్తున్నా' అని జై షా చెప్పారు. ఇక ఐసీసీ కొత్త ఛైర్మన్‌గా జై షా ఎన్నికవడం ఖాయం అని వార్తలు వినిపిస్తున్నాయి. ఆగస్ట్ 27న నామినేషన్కు చివరి తేదీ. అప్పుడు దీనిపై ఓ స్పష్టత రానుంది.

# 'విశ్వంభర' పోస్టర్ వచ్చేసింది




పద్మ విభూషణ్ పురస్కార గ్రహీత, మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుగుతున్న వేళ.. ఫ్యాన్స్‌లో మరింత జోష్ నింపేందుకు విశ్వంభర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది యూవీ క్రియేషన్స్ సంస్థ. మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా ప్రముఖ నిర్మాణ సంస్థ యూవీ క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారీ సోషియో ఫాంటసీ ఫిల్మ్ 'విశ్వంభర'. 'బింబిసార' విజయం తర్వాత వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్న చిత్రమిది. విక్రమ్, వంశీధర్ రెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ నిర్మాతలు. త్రిష, ఆషిక రంగనాథ్ ఈ సినిమాలో హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఈ రోజు చిరంజీవి బర్త్ డే సందర్భంగా, అభిమానులకు కానుకగా ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఈ పోస్టర్ చూస్తుంటే వావ్ అనిపిస్తుంది. పోస్టర్ లో చిరంజీవి త్రిశూలం పట్టుకొని ఓ భారీ కొండపై కొత్త లోకంలోకి వెళ్తున్నట్టు ఉంది. పోస్టర్ చూస్తేనే సినిమా దానికి తగ్గట్టు ఉండబోతుందని తెలుస్తుంది. ఇక మెగాస్టార్ పుట్టిన రోజున ఇలాంటి పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేయడంతో ఈ పోస్టర్ వైరల్ గా మారింది. ఇక ఈ సినిమా సంక్రాంతి కానుకగా 2025 జనవరి 10 న రిలీజ్ కాబోతుంది.

# ఓవర్ నైట్‌లో బ్యూటీ తలరాతే మారిపోయింది



ఇమాన్వీ ఇస్మాయిల్... మొన్నటి వరకు ఈ పేరు పెద్దగా ఎవరికీ పరిచయం లేదు. అయితే ఒక్క ఫొటోతో ఈ బ్యూటీ తలరాతే మారిపోయింది. ఓవర్ నైట్‌లో క్రేజీ హీరోయిన్‌గా మారిపోయింది. ప్రభాస్, హనురాఘవపూడి దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సినిమాలో ప్రభాస్‌కు జోడిగా.. ఇమాన్వీ ఇస్మాయిల్ నటిస్తోన్న విషయం తెలిసిందే. అప్పటి వరకు కేవలం యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లకు మాత్రమే పరిమితమైన ఈ బ్యూటీపై ఒక్కసారిగా ఇండస్ట్రీ దృష్టి పడింది. సీతారామం చిత్రంతో మృణాల్‌ను తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేసిన హను రాఘవపూడి, ఇప్పుడు మరో బ్యూటీని ఇండస్ట్రీకి పరిచయం చేస్తున్నాడు. ఇటీవల సినిమా పూజా కార్యక్రమంలో ప్రభాస్‌తో దిగిన ఫొటోతో ఇమాన్వీ ఒక్కసారిగా ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఒక్కసారిగా ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ బ్యూటీ ఫాలోవర్ల సంఖ్య ఏకంగా లక్ష మంది ఫాలోవర్లు పెరిగిపోయారు. దీంతో ఇప్పుడు ఎక్కడ చూసినా ఈ బ్యూటీ గురించే చర్చ నడుస్తోంది. ఇంకా సినిమా షూటింగ్ కూడా ప్రాంరభమవ్వకముందే ఇమాన్వీకి ఆఫర్లు క్యూ కడుతున్నాయని తెలుస్తోంది. బడ నిర్మాతాలు తమ తదుపరి చిత్రాల్లో హీరోయిన్‌గా ఇమాన్వీని తీసుకోవడానికి అప్పుడే ప్రయత్నాలు ముమ్మరం చేశారని తెలుస్తోంది. అయితే ప్రభాస్‌తో సినిమా పూర్తయ్యేంత వరకు మరో సినిమాకు అంగీకరించకూడదని దర్శకుడు హను రాఘవపూడి ఒక కండిషన్ పెట్టాడని సమాచారం. అంతేకాకుండా మైత్రీ మూవీ మేకర్స్ వరుసగా మూడు సినిమాలు తమ ప్రొడక్షన్ హౌజ్‌లోనే చేసేలా అగ్రిమెంట్ చేసుకున్నారని కూడా వార్తలు వస్తున్నాయి. ఏది ఏమైనా ఈ బ్యూటీ లైఫ్ మాత్రం ఒక్క రోజులోనే మారిపోయిందని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. ఇకా సినిమా షూటింగ్ కూడా మొదలవ్వకముందే.. ఇమాన్వీకి వరుస ఆఫర్లు క్యూ కడుతున్నట్లు వార్తలు వస్తుండడంతో రాత్రికి రాత్రి ఈ బ్యూటీ ఓవర్‌నైట్ స్టార్‌గా మారిపోయింది. మరి ప్రభాస్ సినిమా తర్వాత ఇమాన్వీ క్రేజ్ ఎంతలా పెరుగుతుందో చూడాలి. ఇదిలా ఉంటే ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్‌లో వస్తున్న సినిమాను స్వాతంత్రానికి ముందు జరిగిన సంఘటనల నేపథ్యంలో తెరకెక్కిస్తోన్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించి విడుదల చేసిన కాన్సెప్ట్ ఫొటో సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.

# 'మారుతి నగర్ సుబ్రహ్మణ్యం'.. సరైన టైమ్‌లో బూస్ట్ ఇచ్చిన బన్నీ




ఆగస్టు నెలలో వచ్చిన చిన్న చిత్రాలకు బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు అందుతున్నాయి. ఈ నెల ప్రారంభంలో వచ్చిన 'అయ్' మరియు 'కమిటీ కుర్రోళ్ళు' చిన్న చిత్రాలుగా విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకొని మంచి హిట్స్ గా నిలిచాయి. ఇప్పుడు అదే ట్రాక్ లో రాబోతున్న సినిమా 'మారుతి నగర్ సుబ్రహ్మణ్యం'. ఇది మరొక కామెడీ ఎంటర్టైనర్ కావడంతో మంచి అంచనాలను ఏర్పరచుకుంది. ముఖ్యంగా రావు రమేష్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రంపై హైప్ పెరగడానికి మరో కారణం అల్లు అర్జున్ సపోర్ట్. ఈ చిత్ర ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు బన్నీ హాజరై తన సపోర్ట్ ప్రకటించడమే కాకుండా, తన స్పీచ్ తో మరింత ఉత్సాహాన్ని పెంచాడు. అల్లు అర్జున్ ఈ వేడుకలో చేసిన ఉపన్యాసం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇష్టమైన వారి కోసం తాను ఎప్పటికప్పుడు ముందుకొస్తానని చెప్పిన బన్నీ, రావు రమేష్ సహా ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణులను ప్రశంసించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. బన్నీ ఇచ్చిన స్పీచ్ సోషల్ మీడియాలో ఎందరో ఫ్యాన్స్ ను ఆకర్షిస్తోంది. ముఖ్యంగా 'మారుతి నగర్ సుబ్రహ్మణ్యం' పై ఈ ప్రసంగం మరింత ఆసక్తి కలిగించిందని చెప్పవచ్చు. ట్రైలర్ ద్వారా ఇప్పటికే ఈ సినిమాపై పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ అయ్యాయి. రావు రమేష్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రం ఒక కామెడీ మూవీగా రూపొందింది. రావు రమేష్ అకౌంట్ లో అకస్మాత్తుగా డబ్బులు క్రెడిట్ అవడం, ఆ పరిణామాల చుట్టూ కథ నడవడం ఆసక్తికరంగా ఉంటుందట. ఇందులో కామెడీ ఎలిమెంట్స్ చాలా బాగున్నాయని ట్రైలర్ తో ఒక నమ్మకాన్ని కలిగించారు. ఇటీవల కాలంలో తెలుగు ప్రేక్షకులు ఇలాంటి కామెడీ చిత్రాలకు మంచి సపోర్ట్ అందిస్తున్నారు. దీంతో, 'మారుతి నగర్ సుబ్రహ్మణ్యం' కూడా అదే లైన్లో విజయం సాధించవచ్చని అనిపిస్తోంది. ఈ సినిమా లక్ష్మణ్ కార్య దర్శకత్వంలో రూపొందింది. బుజ్జి రాయుడు పెంట్యాల, మోహన్ కార్య కలిసి నిర్మించిన ఈ చిత్రాన్ని పీబీఆర్ సినిమాస్, లోకమాత్రే సినిమాటిక్స్ నిర్మాణ సంస్థలు సంయుక్తంగా సమర్పిస్తున్నాయి. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను థియేట్రికల్ హక్కులను కొనుగోలు చేసి గ్రాండ్ గా విడుదల చేయడానికి సిద్ధమయ్యారు. తబితా సుకుమార్ సమర్పణలో తొలి చిత్రంగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం విశేషం. దర్శకుడు సుకుమార్ మరియు అల్లు అర్జున్ ఈ చిత్రానికి ముఖ్య అతిథులుగా రావడంతో మంచి క్రేజ్ ఏర్పడింది. ఇక సినిమాను ఈ నెల 23న గ్రాండ్ గా విడుదల చేయబోతున్నారు.

# చీరలో మిల్కీ బ్యూటీ గ్లామర్ బ్లాస్ట్



స్టార్ హీరోయిన్ తమన్నా సౌత్ మరియు బాలీవుడ్ పరిశ్రమల్లో మంచి క్రేజ్ ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. కథానాయికగా ఎన్నో సక్సెస్‌ఫుల్ సినిమాలు చేసిన ఆమె గత కొంతకాలంగా స్పెషల్ సాంగ్స్ తోనూ ప్రేక్షకులను అలరిస్తోంది. తనకు ఉన్న గ్రేస్‌ఫుల్ డ్యాన్స్ స్కిల్స్ తో ఏ సినిమాలో ఐటెం సాంగ్ చేసినా, సినిమా హిట్ అయ్యే అవకాశం పెరుగుతుందని అనిపిస్తుంటుంది.కెరీర్ మొదట్లోనే, బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటించిన 'అల్లుడు శీను' చిత్రంలోని "లబ్బర్ బొమ్మ" పాటలో తన డ్యాన్స్ తో ప్రేక్షకులను ఎట్రాక్ట్ చేసింది. తర్వాత "జై లవకుశ", "గని", "స్పీడున్నోడు" వంటి చిత్రాలలో చేసిన స్పెషల్ సాంగ్స్ కూడా ప్రేక్షకులను విపరీతంగా ఆకర్షించాయి. అయితే, ఆ మధ్య విడుదలైన సూపర్ స్టార్ రజినీకాంత్ "జైలర్" సినిమాలోని "నువ్వు కావాలయ్యా" పాటలో తమన్నా గ్లామర్ షోతో మరోసారి తన ప్రత్యేకతను చూపించింది. ఈ పాటకు వచ్చిన సక్సెస్ సినిమాకు ముందస్తు హైప్ ను పెంచడంలో కీలక పాత్ర పోషిం చింది. అంతే కాదు, తమన్నా పెంచిన గ్లామర్ డోస్ వల్ల పాట ట్రెండింగ్ లో నిలిచింది. తాజాగా తమన్నా మరో స్పెషల్ సాంగ్ తో సందడి చేసిన విషయం తెలిసిందే. ఈసారి బాలీవుడ్ లో స్త్రీ 2 మూవీలో "ఆజ్ కా రాత్" అనే స్పెషల్ సాంగ్ లో చిందులేసింది. 2018లో విడుదలైన 'స్త్రీ' మూవీలో నోరా ఫతేహి ఐటెం సాంగ్ చేస్తే, ఇప్పుడు సీక్వెల్ లో తమన్నా గ్లామర్ తో అదరగొట్టింది. ఇక సోషల్ మీడియాలో కూడా అమ్మడు తన గ్లామర్ తో ట్రెండ్ అవుతోంది. రీసెంట్ గా ఫొటో షూట్ లో అమ్మడు చీరలో మాయ చేసేసింది. ఒక స్టిల్ లో చీరకొంగు పై అలా నీళ్ళు చల్లుతూ కనిపించింది. గతంలో ఎన్నోసార్లు గ్లామర్ స్టిల్స్ ఇచ్చిన అమ్మడు ఈ రేంజ్ లో మ్యాజిక్ చేయలేదని కొందరు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ప్రస్తుతం తమన్నా పలు చిత్రాలలో నటిస్తూ, స్పెషల్ సాంగ్స్ తోనూ దూసుకెళ్తోంది. అయితే, గ్లామర్ సాంగ్స్ కన్నా కొత్త కథాంశాలున్న చిత్రాల్లో నటనకు ప్రాధాన్యత ఇస్తే, ఆమె కెరీర్ మరింత మెరుగ్గా ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

# చిరంజీవి నా కోసం రూ.60 లక్షలు ఖర్చు పెట్టారు : పొన్నాంబళం



టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి 69వ పుట్టినరోజు వేడుకలను అభిమానులను ఘనంగా నిర్వహిస్తున్నారు. కాగా చిరంజీవి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొనేందుకు చెన్నై నుంచి ప్రత్యేకంగా హైదరాబాద్‌కు వచ్చాడు పాపులర్ ఫైట్ మాస్టర్ పొన్నాంబళం . ఈవెంట్‌లో పొన్నాంబళం స్టేజ్‌పై మాట్లాడుతూ.. నేను ఇక్కడికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది. నేను ఇప్పటివరకు 1500 సినిమాల్లో ఫైట్స్ చేశాను. 1985-86లో మా రోజూ జీతం రూ.350.. కానీ చిరంజీవి సినిమా షూటింగ్ టైంలో మాత్రం ఫైటర్లకు రూ.1000 ఇచ్చేవారు. నాకు కిడ్నీ ఫెయిల్యూర్ అయితే చిరంజీవికి ఒకే ఒక ఫోన్ చేసి.. అన్నా నాకు శరీరం బాగా లేదని చెబితే.. ఆయన ఏంటీ నీకా అని అన్నారు.నేను అంతకుముందు ఆంజనేయ స్వామి గుడికి వెళ్లా. నాకు ఎవరు సాయం చేస్తారని ఆలోచిస్తున్నా. అప్పుడు పూజారి వచ్చి చిరంజీవి సుఖీభవ అన్నారు. అలా నాకు చిరంజీవి రూపంలో పరిష్కారం దొరికిందన్నాడు పొన్నాంబళం. నాకు కిడ్నీ ఫెయిల్ అయినప్పటి నుంచి ఇప్పటివరకు చిరంజీవి నా చికిత్స కోసం రూ.60 లక్షలకుపైగా ఖర్చు పెట్టారు. కేవలం చిరంజీవి వల్లే నేను ఈ రోజు మీ ముందు ఇలా ఉన్నా. ఈ జీవితం ఆయన ఇచ్చినదేనంటూ భావోద్వేగానికి లోనయ్యాడు పొన్నాంబళం. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# రికార్డుల మోత మోగిస్తున్న క్రైమ్ థ్రిల్లర్..




ఓటీటీల్లో క్రైమ్ థ్రిల్లర్ జానర్ మూవీస్‌కు ఉండే డిమాండ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ క్రమంలోనే తమిళ విలక్షణ నటుడు విజయ్ సేతుపతి నటించిన మహారాజా మూవీ రికార్డులు సృష్టిస్తుంది. అతని కేరీర్లో 50 వ సినిమాగా వచ్చిన ఈ మూవీ థియేటర్లలో రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. ఆ తర్వాత ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లోకి వచ్చి రికార్డులను క్రియేట్ చేస్తూనే ఉంది. 2024 ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో ఎక్కువ మంది చూసిన ఇండియన్ సినిమాగా విజయ్ సేతుపతి నటించిన మహారాజా నిలిచింది. నిథిలన్ సామినాథన్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ అయి వారాలు అవుతున్నా ఇప్పటికీ టాప్ 10 ట్రెండింగ్ మూవీస్‌లో ఉంది. అది కూడా 8 దేశాల్లో ఉండటం మరో ఘనత. 2024 నెట్‌ఫ్లిక్స్‌లో రికార్డ్ క్రియేట్ చేసిన క్రూ, లాపతా లేడీస్, సినిమాలను వెనక్కి నెట్టి మహారాజా ముందుకు దూసుకొచ్చాడు. ఇప్పటి వరకూ ఈ సినిమాకి 1.86 కోట్ల వ్యూస్ వచ్చాయి. దీనికి ముందు క్రూ మూవీకి 1.79 వ్యూస్ రాగా, లాపతా లేడీస్‌కు 1.71 కోట్లు వ్యూస్ వచ్చాయి. ఈ రెండు సినిమాలు కూడా థియేటర్లలో రికార్డులు కొల్లగొట్టాయి. అయితే ఇప్పుడు అలాంటి సినిమాలను విజయ్ సేతుపతి మహారాజాతో వెనక్కి నెట్టాడు. ఈ సిమాలో అతనితోపాటు బాలివుడ్ డైరెక్టర్ అనురాగ్ కశ్యప్, భారతీరాజా, అభిరామ్, మోహన్ దాస్ తదితరులు నటించారు. ఈ సినిమాకు కాంతారా ఫేమ్ అజనీస్ లోకనాథ్ సంగీతాన్ని అందించాడు. మహారాజా ఓ క్రైమ్ థ్రిల్లర్ మూవీ. ఈ సినిమాలో విజయ్ సేతుపతి సాధారణ బార్బర్‌గా నటించాడు. ఓ సందర్భంలో గుర్తు తెలియని వ్యక్తులు తన ఇంట్లో చొరబడి తమ జీవితాల్లో ఎంతో ముఖ్యమైన లక్ష్మిని ఎత్తుకెళ్లారని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాడు మహారాజా. అసలు ఆ లక్ష్మి అన్నది సినిమాలో పెద్ద ట్విస్ట్‌గా ఉంటుంది. కథ మొత్తం దాని చుట్టూ తిరుగుతూ సస్పెన్స్‌లతో మైండ్ బ్లాక్ చేస్తుంది. ఈ క్రైమ్ థ్రిల్లర్ మూవీని ప్రేక్షకులు ఊహకందని విధంగా ట్విస్టుల మీద ట్విస్టులతో డైరెక్టర్ రూపొందించాడు. సినిమా స్టార్టింగ్ నుంచి చివరి వరకు ప్రతి సీన్ ఎంతో ఉత్కంఠ రేపుతోంది. ఇది తెలిసిన స్టోరియే అనుకొనే లేపో ట్విస్టులతో పిచ్చెక్కిస్తుంది. ఇది సినిమాకు బిగ్గెస్ట్ ప్లస్ పాయింట్. దీని కారణంగానే థియేటర్‌తో పాటు ఓటీటీల్లో దూసుకుపోతుంది. ఈ సినిమాలో విలన్‌గా బాలివుడ్ డైరెక్టర్ నటించడం ప్రధాన బలం. ఆయన విజయ్ సేతుపతితో పోటీపడి నటించాడు. ఓ చిన్న మిస్ అండర్ స్టాండింగ్ జీవితాలను ఎలా మారుస్తుంది అనేది ఈ సినిమాలో చూడొచ్చు.